ఎల్ఆర్ఎస్‌కు మోక్షం

- నగరంలో 33 వేలకుపైగా దరఖాస్తులు
- క్రమబద్ధీకరించాలని మళ్లీ కోరింది 2500 మంది మాత్రమే..
- పరిశీలించి అనుమతి ఇస్తున్న అధికారులు

ఎట్టకేలకు నగరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల్లో కదలిక వచ్చింది. గతంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి అనుమతులు ఇస్తున్నారు. దీంతో ప్రజలు ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు కట్టి ప్లాట్లను క్రమబద్ధీకరించుకుంటున్నారు.

నిజామాబాద్ నాగారం : నగర పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు మోక్షం లభించింది. నాన్ లే అవుట్‌కు సంబంధించి ఇళ్ల స్థలాలు క్రయవిక్రయాలు చేసిన వారికి ఎల్ఆర్ఎస్ వరం. గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ కోసం రూ.1,000 ఫీజు చెల్లించిన వారికి అనుమతి ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే అ



నుమతి ఇచ్చినా ముందుకు కదల్లేదు. ప్రస్తుతం ఈ ప్రక్రియ వేగంగా సాగుతోంది. నగరంలోని 60 డివి

మున్సిపల్ రిపోర్ట్

జన్‌ల పరిధిలో నాన్ లే అవుట్ కింద ఇళ్ల స్థలాలు వేల సంఖ్యలో ఉన్నాయి. గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ స్కీం ప్రవేశ పెట్టింది. క్రమబద్ధీకరణ కోసం రూ.1,000 ఫీజు కట్టి దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. బీఆర్ఎస్ విషయం కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఎల్ఆర్ఎస్‌కు మాత్రం ఎలాంటి అడ్డంకులు లేవు. దీంతో ఎల్ఆర్ఎస్ కింద నగ రంలో 33వేలకు పైగా దరఖాస్తు వచ్చాయి. అయితే ఇందులో 2,500మంది దరఖాస్తుదారులు మాత్ర మే కార్యాలయానికి వచ్చి ఎల్ఆర్ఎస్ కట్టామని క్ర మబద్ధీకరించాలని మళ్లీ దరఖాస్తులు పెట్టుకున్నారు.

400 మందికి మాత్రమే అనుమతి

నగర పరిధిలో 2500 మంది ఇళ్ల స్థలాల పత్రాల జిరాక్సులు కార్యాలయంలో అందించి క్రమబద్ధీకరించాలని కోరారు. వీటిని పరిశీలించిన టౌన్‌ప్లానింగ్ అధికారులు ఇందులో 400 మందికి మాత్రమే అనుమతి వస్తుందని చెబుతున్నారు. మిగతా దరఖాస్తుల్లో సరిపడ పత్రాలు లేవని పెండింగ్‌లో ఉన్నాయని చెబుతున్నారు. క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తుదారులు ఫీజు కట్టాల్సి ఉంటుంది. నగరంలోని ఆయా ప్రాంతాల్లో మార్కెట్ రేటుకు అనుగుణంగా ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. 1981 నుంచి 1990లోపు కొనుగోలు చేసి ఉంటే ఫీజు కేవలం రూ.10వేల లోపు ఉంటుంది. 1990 నుంచి 2000 సంవత్సరం లోపు అయితే.. ఆ ప్రాంతంలోని మార్కెట్ రేటును బట్టి ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. సుమారుగా ఒక్కో ప్లాట్‌కు రూ.30వేల నుంచి రూ.లక్ష వరకు చెల్లించాలి. అప్పుడే ఇళ్లు కట్టుకుంటే టీఎస్ బీపాస్ చట్టం ప్రకారం అన్ని రకాల అనుమతులు, బ్యాంకుల నుంచి రుణాలు లభిస్తాయి.

అనుమతి ఇస్తున్నాం

నగరంలో ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన దరఖాస్తులకు అనుమతి ఇస్తున్నాం. అయితే ఆయా ప్రాంతంలో స్థలాలకు సంబంధించిన మార్కెట్ ఫీజును కట్టాల్సిందే. సుమారుగా రూ. 30వేల నుంచి రూ. లక్ష వరకు ఫీజు ఉంటుంది. ఈ ఫీజు చెల్లిస్తేనే ఇల్లు కట్టుకోవడానికి అనుమతి వస్తుంది.

– కరుణాకర్, టీపీవో

ఎమ్మెల్సీ మహేశ్‌గౌడ్‌కు ఘన స్వాగతం



డిచ్‌పల్లిలో స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

ఇందల్వాయి/డిచ్‌పల్లి/ఖలీల్‌వాడి/మోపాల్: ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత మొదటిసారి జిల్లాకు వచ్చిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్‌కు కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ముప్ప గంగారెడ్డి, నవీన్‌గౌడ్, ఇమ్మడి గోపి, సంతోష్‌రెడ్డి, దస్ల రాజు, చింతల కిషన్ పాల్గొన్నారు. డిచ్‌పల్లిలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. మోపాల్‌లో పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికి బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కెతావత్ యాదగిరి, మండల అధ్యక్షుడు ఎల్లోల్ల సాయిరెడ్డి, సూర్యారెడ్డి, గంగాప్రసాద్, సాయిలు, ప్రతాప్ సింగ్, బున్నె రవి, ప్రవీణ్ రెడ్డి, హైమద్, జలంధర్‌రెడ్డి, రవి, లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.



నగరంలో..

గజమాలతో సన్మానం

ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు నగర యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గజమాలతో సన్మానం చేశారు. నగరంలోని బోర్గాం వద్ద యువజన కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రీతం ఉన్నారు. నగరంలోని అజంరోడ్‌లో పీసీసీ కార్యదర్శి మహమ్మద్ మాజీద్ ఖాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీని సన్మానించారు. అబ్దుల్ ఉద్దీన్, మహమ్మద్ జాఫర్, సయీద్, వాజిద్ ఉన్నారు.



ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద..



మోపాల్‌లో స్వాగతం పలుకుతున్న శేఖర్‌గౌడ్, తదితరులు

క్లుప్తంగా

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నిజామాబాద్‌అర్బన్ : కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి నూతన విద్యా విధానం తీసుకొచ్చిందని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ అన్నారు. శుక్రవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు నిధులు తగ్గించి నిర్వీర్యం చేయడానికి యత్నిస్తున్నారని ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాచకొండ విఘ్నేష్, బోడ అనిల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, గణేష్, ఎస్‌కే అషూర్, ఏఐఎస్‌బీ జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐఎఫ్‌డీఎస్ జాతీయ కన్వీనర్ రాజశేఖర్, నాయకులు తిరుమలేశ్, నవీన్, మహేష్, దీపిక పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి



ఇందల్వాయి : మండల ఆటో యూనియన్ సభ్యులు శుక్రవారం ఆటో బంద్‌కి పిలుపునిచ్చి మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేయడంతో ఆటో డ్రైవర్ల సమస్యలు రెట్టింపు అయ్యాయని వారు పేర్కొన్నారు. డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు. బుచ్చిమల్లు, సతీష్, సాయిలు పాల్గొన్నారు.

దళిత విద్యార్థినుల ఆత్మహత్యపై విచారణ చేయించాలి

సుభాష్‌నగర్ : యాదాద్రి భువనగిరి జిల్లాలోగల ఎస్సీ హాస్టల్‌లో ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్యపై విచారణకు ఆదేశించాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. విద్యార్థినుల ఆత్మహత్యల విషయంలో ప్రభుత్వం త్వరితగతిన విచారణ చేయించి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కుమార్, సందీప్ కుమార్, బాలకృష్ణ, సాయిపవార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు



మోపాల్ : మండలంలోని నర్సింగ్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో శ్రీనునాయక్ డెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు దంతపరీక్షలు నిర్వహించారు. 90 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు. వైద్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కులగణన కోసం తీర్మానం హర్షణీయం

నిజామాబాద్‌నాగారం: కుల గణన కోసం శాసనసభలో శుక్రవారం తీర్మానం ప్రవేశ పెట్టడం హర్షణీయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుల గణనతో బీసీల జనాభా లెక్కలు తెలనున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ మేరకు స్థానిక సంస్థల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నట్టు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో పేర్కొనడాన్ని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

లలితాదేవి ఆలయంలో యజ్ఞం



నిజామాబాద్ సిటీ: నగరంలోని న్యాల్‌కల్‌రోడ్డు శ్రీ లలితా దేవి ఆలయంలో శిశిర నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం చండీ మహాహోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మాధికారి రాజేంద్రకుమార్ శర్మ, పశుపతి శర్మ, పురోహితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య ఉత్సవాలు కొనసాగుతున్నాయి.

సొసైటీలో అక్రమాలపై నివేదిక

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోలోని కోటగల్లీలో ఉన్న ప్రాథమిక సహకార సంఘంలో అవకతవకలపై డీసీవో శ్రీనివాసరావు శుక్రవారం నివేదిక అందజేశారు. 2018–19లో అప్పటి సొసైటీ సీఈవో శివరామరాజు, క్యాషియర్ భాస్కర్ రైతులకు దొంగ రశీదులు ఇచ్చి రూ.82 లక్షలు అవినీతి చేశారని నివేదికలో పేర్కొన్నారు. వారం రోజుల్లో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించి సహకార సంఘంలో జరిగిన అవినీతిపై చర్చించి, 15 రోజుల తర్వాత మహాజన సభను నిర్వహించాలని డీసీవో ఆదేశించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఇందల్వాయి : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ సూచించారు. ఇందల్వాయి టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు భద్రత, ట్రాఫిక్ సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, డిచ్‌పల్లి సీఐ మల్లేశ్ హాజరై మాట్లాడారు. ఏసీపీ మాట్లాడుతూ.. మండల కేంద్రాలు, ప్రధాన రోడ్ల వెంట వ్యాపారాలు నిర్వహించే వారు ఈ నెలాఖరులోగా సంబంధిత అధికారుల వద్ద అనుమతి పొందాలని సూచించారు. రోజుకు రూ.ఐదు వందలు మించి వ్యాపారం చేసే వారు



మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ నారాయణ

దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇన్‌చార్జి ఎస్సై మనోజ్, టోల్‌ప్లాజా అధికారులు చలపతిరావు, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

షబ్బీర్ అలీకి సన్మానం



ఖలీల్‌వాడి : ప్రభుత్వ సలహాదారుగా నియమితులై జిల్లాకు మొదటిసారి వచ్చిన షబ్బీర్ అలీని ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద కాంగ్రెస్ నాయకుడు ఆదే ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానించారు. పైసా ఎల్లయ్య, ఈర్ల శేఖర్, సాయికుమార్ పాల్గొన్నారు.

నేడు ఇసుక నిల్వల వేలం

రెంజల్(బోధన్): గతంలో పట్టుబడిన రెండు ట్రాక్టర్ల ఇసుక నిల్వలకు శనివారం వేలం పాట నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రాంచందర్ తెలిపారు. ఆసక్తి కల్గిన వారు రూ.1000 దరావతు చెల్లించాలని సూచించారు. నీలా గ్రామం పెద్ద వాగు నుంచి ఇసుకను తరలిస్తుండగా పట్టుకుని తహసీల్ కార్యాలయం ఆవరణలో నిల్వ చేసినట్లు పేర్కొన్నారు.

మద్దతు ధరల చట్టాన్ని తీసుకురావాలి



మెంట్రాజ్‌పల్లిలో ధర్నా చేస్తున్న నాయకులు



సిరికొండలో రైతు కూలీ సంఘం నాయకులు



మంచిప్పలో మాట్లాడుతున్న పెద్ది వెంకట్రాములు

డిచ్‌పల్లి : రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరల చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని సీపీఐ(ఎం ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్‌లో పిలుపులో భాగంగా శుక్రవారం నేషనల్ హైవేలో గంటసేపు రాస్తారోకో చేశారు. ఆయన మాట్లాడుతూ.. పంటలకు గిట్టుబాటు ధర లేక దేశవ్యాప్తంగా అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. విద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులపై భాష్ప వాయువు ఉపయోగించడం సరికాదన్నారు. ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, దేవస్వామి, కృష్ణాగౌడ్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయినాథ్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, నగేష్, రవీందర్, మణికంఠ పాల్గొన్నారు.

సిరికొండ : పంటలకు కనీస మద్దతు ధరల చట్టాన్ని ప్రవేశ పెట్టాలని రైతు కూలీ సంఘం మండలాధ్యక్షుడు నిమ్మల భూమేష్ డిమాండ్ చేశారు. రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సిరికొండలో శుక్రవారం నిరసన తెలిపారు. ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టాల ఉద్యమంలో రైతులపై మోపిన కేసులను ఎత్తివేయాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని, ఆటో డ్రైవర్లను ఆర్టీసీలో 30 శాతం నియమించాలని డిమాండ్ చేశారు. నర్సాగౌడ్, గులాం హుస్సేన్, శివరాజ్, రాములు, కృష్ణ, గంగారం, గోపి, దాసు, రాజన్న, భూమన్న, సంజీవ్ పాల్గొన్నారు.

నిజామాబాద్ అర్బన్ : ఢిల్లీలో రైతుల నిరసనకు మద్దతుగా శుక్రవారం నగరంలో ఎన్టీఆర్ చౌరస్తాలో యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో సంఘీభావ ప్రదర్శన చేశారు. నాయకులు శంతన్, సుధాకర్, పెంటన్న, కిషన్, అరవింద్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడతాం

మోపాల్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొడతామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పెద్ది వెంకట్రాములు పేర్కొన్నారు. భారత గ్రామీణ బంద్‌లో భాగంగా శుక్రవారం మండలంలోని మంచిప్పలో దుకాణాలు, ఆటోలను పెద్ది వెంకట్రాములు బంద్ చేయించారు. మోదీ ప్రభుత్వం దేశాభివృద్ధిని విస్మరించి, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని ఆరోపించారు. నాయకులు కదం రాజు, తదితరులు పాల్గొన్నారు.

రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

ఖలీల్‌వాడి : కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ డిమాండ్ చేశారు. శుక్రవారం బహుజన వామపక్ష కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సిద్ధిరాములు, బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, బీఎల్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మధు, రాజేందర్, జి యాదయ్య, మురళి, శ్రీశైలం, ప్రశాంత్, ప్రసాద్, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.



నగరంలో బీఎల్‌టీయూ ఆధ్వర్యంలో ర్యాలీ

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,800	వెండి (కిలో)	75,400
22 క్యారెట్స్	58,830	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	30
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	60	80
కొత్తిమీర	15	30	గోరుచిక్కుడు	60	80
పుదీనా	25	50	చిక్కుడుకాయ	35	50
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్–1 ఊరు పేరు భైరవకోన (తెలుగు) – 1.40, , 7.35, 10.30, ఓయ్ 4.25
- స్క్రీన్–2 మేడమ్ వెబ్ (ఇంగ్లిష్) – 11.00, 4.45, 7.30, 10.40
- స్క్రీన్–3 ఈగల్ (తెలుగు) – 1.30, 4.30,7.30 హనుమాన్ (తెలుగు) – 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్–1 మేడమ్ వెబ్ (ఇంగ్లిష్) – 12.20, తేరి బాతోమే (హిందీ) 3.00, ఓయ్ 6.10 ఊరు పేరు భైరవకోన 9.40
- స్క్రీన్–2 ఈగల్ – 12.00,10.00 హనుమాన్(హిందీ) 3.20, 6.40
- స్క్రీన్–3 రాజధాని ఫైల్స్ (తెలుగు) – 1.00 మేడమ్ వెబ్ (ఇంగ్లిష్) – 4.20,10.05
- స్క్రీన్–4 ప్రవీణ్ ఐపీఎస్ (తెలుగు) – 12.40, ఊరు పేరు భైరవకోన 4.20, మేడమ్ వెబ్ (ఇంగ్లిష్) 7.20 తేరి బాతోమే (హిందీ) , 10.00

దేవి హనుమాన్ (తెలుగు)

నటరాజ్ అంబాజీపేట మ్యారేజి బ్యాండ్(తెలుగు)

లలితామహల్ ఈగల్ (తెలుగు)

విజయ్ లాల్‌సలామ్(తెలుగు) 11.15, 6.15 యాత్ర–2 (తెలుగు) 2.15, 9.15

ఘనంగా రథసప్తమి వేడుకలు



జెండా బాలాజీ ఆలయంలో రథం లాగుతున్న భక్తులు



చక్రంగుడిలో పల్లకీ సేవ

నిజామాబాద్ సిటీ : జిల్లాలోని పలు ఆలయాలలో శుక్రవారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని జెండా బాలాజీ ఆలయం, బ్రహ్మపురి చక్రంగుడిలో స్వామివారిని అర్చకులు ప్రత్యేక రథంపై ఊరేగించారు. అలాగే భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. జెండా బాలాజీ ఆలయ కమిటీ చైర్మన్ జాలిగాం గోపాల్, ధర్మకర్తలు, అర్చకులు కందళై నరసింహమూర్తి, నాగరాజు శర్మ పాల్గొన్నారు.

అలరించిన శివలీల హరికథ

రథసప్తమి వేడుకల సందర్భంగా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రముఖ హరికథ గాయకుడు చిరంజీవాచార్యులు నిర్వహించిన శ్రీ శివలీల హరికథ భక్తులను అలరించింది. ఆలయంలో సుమారు రెండుగంటలు హరికథ కొనసాగింది. అనంతరం దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ, ఆలయ ఈవో వేణు చిరంజీవాచార్యులను సన్మానించారు.



సన్మానాలు..

బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు..



ఇందల్వాయి : ఇందల్వాయి ఎంపీడీవోగా విధులు నిర్వర్తించి బదిలీ అయిన రాములునాయక్‌ను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సన్మానించారు. ఎంపీపీ రమేష్ నాయక్, నూతన ఎంపీడీవో అనంతరావు, వైస్ ఎంపీపీ అంజయ్య పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోకు..



ధర్పల్లి : ధర్పల్లి నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన బాలకృష్ణను ఎంపీపీ సారిక హనుమంత్‌రెడ్డి శుక్రవారం సన్మానించారు.

మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు..

సిరికొండ : మండలంలోని చిన్నవాల్గోట్ ప్రభుత్వ పాఠశాలలో మాజీ సర్పంచ్ రాజు, మాజీ ఉపసర్పంచ్ మోహన్‌రెడ్డిని సన్మానించారు. హెచ్‌ఎం రమ్య, గోవర్ధన్‌రెడ్డి, మధు, స్వప్న ఉన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా



నిజామాబాద్‌నాగారం : కార్యకర్తలు అధైర్య పడొద్దని.. ఆత్మ స్థైర్యం కోల్పోవద్దని అండగా ఉంటానని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. శుక్రవారం నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హామీలు అమలు చేసేలా కార్యకర్తలు పోరాటం చేయాలన్నారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు కార్యక్రమాలు జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు.

హిందువుల చిరకాల స్వప్నం రామమందిరం



సుభాష్‌నగర్ : హిందువుల చిరకాల స్వప్నం అయోధ్యలో రామమందిర నిర్మాణమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి అయోధ్య రాముడిని దర్శించుకుని తిరుగు ప్రయాణమైన రైలును సాలార్‌పూర్ రైల్వేస్టేషన్‌లో ఆయన జెండా ఊపి ప్రారంభించారు. పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమన్న, అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డి, రామ భక్తులు పాల్గొన్నారు.

ఇందల్వాయికి తరలిన కాంగ్రెస్ నాయకులు



సిరికొండ: ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీలకు స్వాగతం పలకడానికి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఇందల్వాయికి శుక్రవారం తరలివెళ్లారు. టోల్‌ప్లాజా వద్ద వారికి స్వాగతం పలికారు. పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి, ఆసిఫ్, దిగంబర్, జీవన్, రాజేందర్‌గౌడ్, జాఫర్, భూమన్న, ప్రేమ్, ఫారూఖ్, అర్షద్ అలీ తదితరులు వెళ్లారు.